ఉపాధి కూలీలకు అందని వేతనం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ పంచాయతీ గ్రామస్తులు ఉపాధి హామీ పథకం కూలి డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు మూడు నాలుగు రోజుల్లో మీ ఖాతాలో జమ అవుతాయన్నారనీ, పిల్లల యూనిఫామ్ టీచింగ్ నిమిత్తం ట్రైలర్‌కి అమౌంట్ ఇవ్వాలని టీచర్లు ఫోన్‌చేసి ఒత్తిడి తెస్తున్నారన్నారని ఆవేదన చెందారు. గత సంవత్సరం రాజమ్ చిక్కుళ్ళ వంటలు పోయాయి ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకం ద్వారా కూలి డబ్బులు రాక కుటుంబ పోషణకు కొరకు నాన్న అవస్థలు పడుతున్న తరుణంలో గత పది రోజులగా భారీ వర్షాలు వలన ఏమీ చేయలేని దినాస్థితిలో ఉన్నామన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఉపాధి కూలీ సొమ్ము బ్యాంక్ ఖాతాలో జమ చేసేలా చర్యలు తీసుకోని మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

కొండ రహదారిలో కూలిన భారీ వృక్షాలు

చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారిలో రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-చింతపల్లి: వాయువ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మన్య ప్రాంతంలో గడిచిన రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా లంబసింగి కొండ రహదారిలో భారీ వృక్షాలు ప్రధాన రహదారికి అడ్డంగా నేలకూలాయి. ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలతో మన్య ప్రాంతం తడిసి ముద్దయింది. రహదారి పక్కన ఉండే కొండ ప్రాంతం కోతకు గురై చింతపల్లి-నర్సీపట్నం ప్రధాన రహదారిలోని లంబసింగి కొండ రహదారిలో భారీ వృక్షాలు రహదారికి అడ్డంగా నేల కూలు తున్నాయి. చింతపల్లి - నర్సీపట్నం మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ కి సమాచారం అందించడంతో స్పందించిన ఆయన హెడ్ కానిస్టేబుల్ గెమ్మెలి సన్యాసిరావు, సిబ్బంది తో కలిసి రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను తొలగించేందుకు జెసిబిని ఏర్పాటు చేశారు. దీంతో రహదారికి అడ్డంగా చెట్టు కూలడంతో సుమారు రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సంఘటనతో ప్రయాణికులు వర్షానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొండ రహదారికి ఇరువైపుల ప్రమాద భరితంగా ఉన్న వృక్షాలను తొలగించాలని ప్రయాణికులు, వాహన సోదరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జి.మాడుగుల : మండల కేంద్రంలో వాయుగుండం ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న

వర్షాలకు జిమాడుగుల పంచాయతీ సొడేకు ప్రధాన రహదారిలో చెట్టు పడి రాకపోకలకు అంతరాయం కలగడంతో విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కె.రాంబాబు. పంచాయితీ కార్యదర్శి ఆర్.రవిశాస్త్రి. సంఘట స్థలానికి చేరుకొని చెట్టును తొలగించారు. ట్రాఫిక్ అంతరం లేకుండా చర్యలు చేపట్టారు. అనంత రం జిమాడుగుల పంచాయతీలో బొంజంగి గ్రామముకు వెళ్లడానికి నిర్మించిన పైపు కల్వర్టు కొట్టుకు పోవడంతో దాని పరిశీలించారు. అనంతరం సొడెకు గ్రామంలో తుఫాన్ ప్రభావంతో కోట లక్ష్మయ్య, సిగ్గే బాబురావులకు చెందిన రెండు ఇల్లు వర్షం ప్రభావంతో కూలిపోవడంతో వాటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవణమ్మ. ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్. వెల్ఫర్ సాయి పాల్గొన్నారు.

రోడ్డుపై వరద నీరు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండ వినాయక గుడి వద్ద గల మెయిన్ రోడ్డుపై కల్వర్టు మూసుకుపోవడంతో నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. ఈ కల్వర్టుపైన చెరువు ఉండటంతో నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వ్యాపారులు చెత్తను తీసుకువెళ్లి కల్వర్టులో వేయడం వలన కల్వర్టు పూర్తిగా మూసుకుపోయింది. దీంతో నీరు ప్రవహించడంతో రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో వాహనదారులు పలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు బాగు చేసి ఆక్రమణలను తొలగించవలసిందిగా వాహన శోధకులు కోరుతున్నారు.

చెరువును తలపిస్తున్న జిసిసి డిఆర్ డిపో

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో కూడుస్తున్న వర్షాలతో మురుగు కాలువలు, పంట పొలాలే గాక గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జిసిసి డిఆర్ డిపోల చెంత చేరిన వర్షపు నీటితో చెరువులను తలపిస్తున్నాయి. ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న లోతుగెడ్డ జంక్షన్ జిసిసి డిఆర్ డిపో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నీటితో నిండిపోయింది. జిసిసి అధికారులు ప్రజలకు నిత్యవసర సరుకులు అందించేందుకు గాని ప్రజలు వాటిని పుచ్చుకునేందుకుగాని వెళ్లేందుకు వీలు లేకుండా పరిస్థితి తయారయిందని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రహదారి విస్తరణ పనులు చేపట్టిన గుత్తేదారు ప్రత్యేక చొరవ తీసుకొని ఇటువంటి చోట నీరు నిలవకుండా కాలువల గుండా పోయేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు, జిసిసి వినియోగదారులు కోరుతున్నారు.

సకాలంలో భాధితులకు సహాయం అందించండి : కలెక్టర్

విశాలాంధ్ర-చింతూరు... వరద సహాయ సహకారాలు వరద బాధితులకు సకాలంలో అందించే విధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం చింతూరు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. ఆర్ డబ్ల్యు యస్ ద్వారా వాటర్ ప్యాకెట్లు సరఫరాతో పాటు పాడిన బోర్లు రిపేర్లకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా రోడ్ల కట్ వివరాలు తయారు చేసే సమర్పించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ముంపు మండలాల్లోని గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆసుపత్రిలో చేర్చాలని సూచించారు. సుమారు 226 మందిని గర్భిణీ స్త్రీలను దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేయడం జరిగిందని, ప్రతి మండలంలో మొబైల్ మెడికల్ క్యాంపులు, పునరావాస కేంద్రాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఏపీ ఈపీడీసీఎల్ విద్యుత్ సరఫరా, తొలగింపు వివరాలు ముందుగానే వరద బాధితులను తెలియజేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కొండలరావును ఆదేశించారు. మత్స్యశాఖ ద్వారా ముంపునకు గురయ్యే చేపల చెరువులు గూర్చి ఆరా తీశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన 1132 మెట్రిక్ టన్నుల బియ్యం ముందుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 554 మెట్రిక్ టన్నుల బియ్యం వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. బంగాళదుంపలు, కూరగాయలు, వంటనూనె వరద బాధితుల కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వరద సహాయక చర్యలు గూర్చి ప్రజలను అప్రమత్తం చేయాలని, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ రకాలైన సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, డిఎం & హెచ్ ఓ జమల్ భాష, డిపిఓ కొండలరావు. డిఎల్ పి ఓ రఘునందన్, ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్ ఎండి యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

పొంగి ప్రవహిస్తున్న కోరుకొండ-బూరుగుబయలు కాలువ

కాల్వకు వంతెన నిర్మాణం చేపట్టాలని సుమారు 8 గ్రామాల గిరిజనులు వేడుకోలు

విశాలాంధ్ర-చింతపల్లి : వాయువ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గడిచిన రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా మండలంలోని మారుమూల పంచాయతీ అయిన బలపం పంచాయితీ పరిధిలోని కోరుకొండ, బూరుగుబయలు కాలువ పొంగి ప్రవహిస్తుండడంతో తూరుమామిడి, బురద మామిడి, బూరుగుబయలు, వీరవరం, కుడుముల, సుర్తిపల్లి, కొత్త ఊరు గ్రామాలకు చెందిన గిరిజనులు బాహ్య ప్రపంచానికి దూరంగా జీవనం సాగిస్తున్నారు. నిత్యవసర సరుకుల నిమిత్తం కోరుకొండ మీదుగా అన్నవరం, చింతపల్లి వెళ్లాలన్నా అదే క్రమంలో ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యవసర సమయాలలో కానీ, గర్భిణీలను కోరుకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్న ఈ కాల్వ దాటే వెళ్లాలి. అటువంటి కాలువ ఉధృతంగా ప్రవహించడంతో ఈ ప్రాంత రోగులు, గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లలేని స్థితిలో ఇళ్ల మద్దె కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, బండ్రైవ్ కాలువకు వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పలుమార్లు వైకాపా ప్రభుత్వానికి, ఆ ప్రభుత్వంలో పనిచేసిన జిల్లా ఉన్నత అధికారులకు పలుమార్లు వినతి పత్రం సమర్పించినా వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమని, నూతనంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని బండ్రైవ్ కాలువకు నిధులు కేటాయించి వంతెన నిర్మాణం చేపట్టాలని ఈ గ్రామాలకు చెందిన వార్డు సభ్యుడు పొంగి లింగారావు, బొరుబోజి లక్ష్మణరావు, గబ్బాడి సూరిబాబు, కోరాబు చిన్నయ్య వడాల్, వంచరబు చిట్టి బాబు, ఎంద్రపల్లి సింహాచలం పలువురు గిరిజనులు కోరుతున్నారు.

జేసీగా భాద్యతలు స్వీకరించిన డా.అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ కర్నాటక రాష్ట్రానికి చెందిన ఎంబిబిఎస్ గ్రాడ్యుయేట్ డా.ఎం.జే. అభిషేక్ గౌడ్ సోమవారం పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇదివరకు గ్రామ, వార్డు సచివలయాల శాఖలో అదనపు సంచాలకులుగా పని చేసానని, ఇటీవల బదిలీలలో భాగంగా అల్లూరి జిల్లాకు జెసి గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. గతంలో అస్సాం లో కొంత కాలం గిరిజన ప్రాంతంలో పని చేసిన అనుభవం ఉన్నందున గిరిజన ప్రాంతానికి బదిలీపై రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గిరిజనులకు ఎంత చేయగలనో అంతా చేస్తానని, గిరిజనుల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వెల్లడించారు. ప్రస్తుతం జిల్లాలో గల చింతూరు డివిజన్ లో వరద ప్రభావం ఉన్నందున అక్కడికి వెళ్లి వరద భాధితులకు ఎటువంటి సమస్యలు లేకుండా విమర్శలకు తావు లేకుండా నిత్యావసర, అడ్వాన్స్ రేషన్, మొదలగు సరుకులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డుల జారీలో సమస్యలు అధిగమించి అర్హులైన వారికి కార్డుల జారీకి కృషి చేస్తానని పేర్కొన్నారు. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత జిల్లా కలెక్టర్ సూచనాదేశాల మేరకు జిల్లా అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని వివరించారు.

వర్షాలకు నేలమట్టమైన ఇల్లు

విశాలాంధ్ర-జీకే వీధి: మండలంలోని మొండిగడ్డ పంచాయతీ బూరుగుపాకల గ్రామానికి చెందిన గబులంగి చంద్రమ్మ అనే గిరిజనురాలు మట్టితో నిర్మించుకున్న ఇల్లు ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నెలమట్టమయింది.ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణాపాయం తప్పిందని కాస్తయినా మిగలకుండా మొత్తం కూలిపోగా కట్టుబట్టలతో బయట ఉన్నానని తీవ్రత కలత చెందుతుంది.నాపై దయతలచి ప్రభుత్వం నన్ను ఆర్థికంగా ఆదుకోవాలని గిరిజనురాలైన చంద్రమ్మ అధికారులు ను వేడుకుంటుంది.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాలు దూరం : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-సాలూరు: వ్యక్తిగత పరిశుభ్రత,మంచి ఆహార నియమాలు పాటిస్తే రోగాలు దరిచేరవని కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం సాలూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించుటకు విచ్చేసిన జిల్లా కలెక్టరు సాలూరు ఏరియా హాస్పిటల్ ను తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్నారులు, పెద్దలతో మాట్లాడారు. వైద్య సేవల పట్ల ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. ఏరియా ఆసుపత్రి పరిధిలో రక్తహీనత సమస్యలపై ఆరా తీసారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త నమూనా సేకరించి రక్తహీనతను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. రక్త హీనత నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. గర్భిణీలలో రక్త హీనతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రసవ సమయంలో ఇబ్బందులు రాకుండా చూడవచ్చని చెప్పారు. చిన్నారుల్లో సైతం రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం విధిగా అందాలని, దీనిని పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రక్త కణాల విభజన యూనిట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రక్త నిధి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. సాలూరులో ప్రస్తుతం 50 పడకలు ఉన్నాయని, వంద పడకలకు పెంచడం జరిగిందని, నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందున తాత్కాలిక షెడ్ ను రూ.10 లక్షలతో నిర్మించుటకు మంజూరు చేశామని ఆయన చెప్పారు. రోగులకు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, మందులు సమయానికి ఇవ్వాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, నియంత్రణలో ఉన్నప్పటికీ పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శివ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడిట్ అధికారులకు సహకరించండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్యాలయంలో ప్రీ ఆడిట్ నిర్వహిస్తున్న సందర్భంగా ప్రీ ఆడిట్ అధికారులకు మున్సిపల్ అధికారుల సిబ్బంది సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. పార్వతీపురం పురపాలక సంఘం కి సంబంధించి నూతనంగా వచ్చిన ప్రీ ఆడిట్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ ను వారు మర్యాదపూర్వకంగా కలిసి ప్రీ ఆడిట్ గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ప్రీ ఆడిట్ సిబ్బంది అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ హేమ సుందరరావు, సీనియర్ ఆడిటర్ లు మరడాన శంకర్, చందక సత్యం, మున్సిపల్ జూనియర్ అకౌంటు ఆఫీసర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ : వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : ఆర్టీసీ బస్సును లారీ ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికునికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గరుగుబిల్లి మండలం రాయివలస గ్రామానికి చెందిన మరిశర్ల అప్పలనాయుడు సోమవారం కొమరాడ మండలం చోళ్లపదం గ్రామంలో తమ బంధువు చనిపోవడంతో పరామర్శకు తనతో పాటు మరిశర్ల సంజీవి కుమార్, మరిశర్ల మహేశ్వరమ్మ, మరిశర్ల పద్మ, మరిశర్ల సత్యనారాయణ ద్వారపురెడ్డి గౌరమ్మలతో కలసి పార్వతీపురం నుండి ఆర్టీసీ బస్సులో చోళ్ళపదం వెళ్తున్నారు. కోటిపాం దాటిన తరువాత గుమడ ముందు ఎదురుగా కొమరాడ నుండి పార్వతీపురం వైపు వస్తున్న లారీ బస్సు మధ్య భాగంలో ఢీకొట్టింది. ఈసంఘటనలో బస్సు కుడి ప్రక్క అద్దం దగ్గర కూర్చొన్న అప్పలనాయుడు నుదురుకు తీవ్ర గాయమై రెండు కళ్లు వాచిపోయాయి. ముక్కుకు గాయాలయ్యాయి. గమనించిన అతనితో వచ్చిన బంధువులు ఆటోలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని వచ్చి జాయిన్ చేసారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

పూర్ణపాడు-బిలాబేసు వంతెన పూర్తి చేయండి : సీఎంను కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్య, 2024ఎన్నికల హామీ పూర్ణపాడు బిలాబేసు వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తొలి ప్రాధాన్యత పూర్ణపాడు బిలాబేసుకు ఇవ్వాలని కోరారు. గతంలో తెలుగు దేశం పార్టీ పరిపాలన లో ఉన్న సమయంలో 2015లో జీఓనంబర్-72 ద్వారా 9కోట్ల 98లక్షల మంజూరు చేసి 2019 నాటికి 70శాతం పనులు పూర్తి చేయగా 7కోట్ల 57లక్షలు బిల్లు చెల్లింపు జరిగిందని తర్వాత పనులు నిలిచి పోయాయని 2021లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జీఓ నెంబర్ 700 ద్వారా 7కోట్ల రూపాయలు మంజూరు ప్రకటన కే పరిమితమైందని తెలిపారు.ఎన్నికల్లో ప్రధాన హామీ పూర్ణపాడు బిలాబేసు వంతెన త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ప్రాథమిక ఆదర్శ పాఠశాలను రాష్ట్ర జిల్లా టీం అధికారులు తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఉన్న ప్రాథమిక ఆదర్శ పాఠశాల స్టేట్ టీం, జిల్లాటీం అధికారులు సోమవారం సందర్శించారు.విద్యా ప్రవేశం కార్యక్రమం నిర్వాహణతోపాటు సోమవారం నుంచి ప్రారంభించినశిక్షా సప్తాహ్ కార్యక్రమం గూర్చి ఆరా తీశారు. ఇందులో భాగంగా సోమవారం నాడు స్థానిక వనరులను ఉపయోగించి బోధనాభ్యాసన సామాగ్రి తయారుచేసి ప్రదర్శించడం, మట్టితో కొన్ని నమూనాలను తయారుచేసి పాఠశాల వాతావరణం పండగను తలపింపజేసిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎఎంఓ శ్రీనివాసరావు, స్టేట్ సాల్ట్ కోఆర్డినేటర్ జి నాగరాజు, డిస్ట్రిక్ట్ సాల్ట్ కోఆర్డినేటర్ కోటీశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి జి సూరిదేముడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ, నిర్వాసితుల భూముల్లో ఆక్రమణలు తొలగించాలి

జిల్లా రెవెన్యూ అధికారి కేశవ నాయుడు

విశాలాంధ-పార్వతీపురం : ప్రభుత్వ భూములు, తోటపల్లి నిర్వాసితులకు కేటాయించిన భూముల్లో అక్రమణలను తక్షణమే తొలగించాలని జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికను సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించగా స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి నిర్వహించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి అందజేసిన 69 ఆర్జీలపై జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మరిపివలస, బగ్గందొరవలస గ్రామాల్లో కాలువల్లో పూడికతీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని మరిపివలస, బగ్గందొరవలస తదితర గ్రామాల్లో పారిశుధ్య పక్షోత్సవాల్లో భాగముగా కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తున్నట్లు పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ తెలిపారు. సోమవారం నాడు ఆయన పలు గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పక్షోత్సవాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఆరోగ్యాన్ని కాపాడేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 14 రోజులపాటు రోజు వారీ చేయాల్సిన కార్యక్రమాలను గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు సూరం దొర, నారాయణరావు, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, శ్రీనివాసరావులు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై స్పందించండి

మున్సిపల్ కమిషనర్‌కు జిల్లా వినియోగదారుల సంఘం వినతి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్యలు తీసుకోవాలని జిల్లా వినియోగదారుల సంఘం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించింది. జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు సూర్యారావు ఆధ్వర్యంలో వినియోగదాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వలన వచ్చు సీజనల్ వ్యాధులను, పట్టణంలో కుక్కల బెడద విపరీతంగా ఉన్నందున వాటిపై నివారణ చర్యలు వెంటనే తీసుకోవాలని సభ్యులు కోరారు. పట్టణంలో వీది బండ్లపై పకోడీలు పానీపూరి రంగులు కలిపిన మసాలా మాంసములు మాంసం దుకాణాలు హోటల్లు వాటిపై తక్షణ చర్యలు తీసుకోమని పురపాలక కమిషనర్ కు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి రామకృష్ణ, సభ్యులు మధు శ్రీహరి అప్పలరాజు ఎం ఈశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ ప్రత్యేక క్యాంపులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నేటి నుంచి మునిసిపాలిటీలోని పలు సచివాలయాలలో ఆధార్ ప్రత్యేక నమోదు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు, కాలేజ్ విద్యార్థులకు పరిసరాల్లో ఉన్న ప్రజల కొరకు 23,24వ తేదీలలో చర్చి వీధి సచివాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు, వాసవి జూనియర్ కళాశాల సచివాలయంలో వాసవి జూనియర్ కళాశాల, టి ఆర్ ఎం ఎం పాఠశాల విద్యార్థులు, 25 వ తేదీన గాంధీనగర్ సచివాలయం, కొత్త వలస 2 సచివాలయంలో భాస్కర్ జూనియర్ కళాశాల విద్యార్థులు కె.పి.య. ఉన్నత పాఠశాల 26వ తేదీన గాంధీనగర్ సచివాలయం కొత్తవలస 2 సచివాలయంలో కెపిఎం పాఠశాల భాస్కర్ కళాశాల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తవలస ఏరియా 27న కొత్త బెలగాం 8 సచివాలయం నందు అంగన్వాడి బంగారమ్మ కాలనీ బెలగాం కొత్త బెలగాం మేదర వీధి 1 సచివాలయం ముందు అంగన్వాడి శంఖ వీధి జగన్నాధపురం ప్రాంత ప్రజల కొరకు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలనునిర్వహించడం జరుగుతుందని కావున ఆ ప్రాంత ప్రజలుఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మన్య ప్రాంతం సహకారం మరువలేనిది : పీవో శుభం బన్సల్

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎలో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని, ఎన్నికల సమయంలో మీ అందరి సహకారం మరువలేనిదని అన్నారు. సోమవారం సీతంపేట పీవో గా పనిచేస్తూ తిరుపతి జేసీగా బదిలీపై వెళ్తున్న శుభం బన్సల్ కు ఐటిడిఎ అధికారులు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంధర్భంగా పలువురు అధికారులు పీవోగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపీవో గణేష్, ఈఈ సింహాచలం, డీడీ అన్నదొర, ఏవో విజయరాణి, ఎంపిడివో గీతాంజలి, తహసీల్దార్, ఎస్ ఆర్కుజీయస్ ఏపీడీ, ఏఎంవో కోటీబాబు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలువలు, వాగులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : తుఫాన్ కారంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద నీరు చేరి కాలువలు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ప్రమాదం జరిగే ఆస్కారం ఉండటంతో మండల రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు ఆయా వాగులు, కాలువలు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, భద్రత చర్యలు చేపట్టారు. మారేడుమిల్లి సీఐ రుద్రరాజు భీమరాజు తన సిబ్బందితో కలిసి సున్నంపాడు గ్రామ సమీపంలో ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న నూరుపూడి కొండ వాగును సోమవారం పరిశీలించారు. అక్కడ ప్రజలు ఎవరు కూడా వరదలు తగ్గేవరకు వాగులు తాటవద్దని పలు సూచనలు, సలహాలు చేశారు. సమస్యలు ఏమైనా ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పంట పొలాలలో అవసరానికి మించిన వర్షపు నీటిని తొలగించండి

తుఫాను తగ్గేవరకు నాట్లు వేయవద్దు

గిరి రైతులకు సూచించిన వ్యవసాయ సహాయ సంచాలకురాలు జాహ్నవి

విశాలాంధ్ర-చింతపల్లి : తుఫాను కారణంగా కురుస్తున్న వర్షాలతో పంట పొలాలలో అవసరానికి మించిన నీటిని వెంటనే తొలగించాలని, అదే క్రమంలో తుఫాను ప్రభావం తగ్గే వరకు నాట్లు వేయడాన్ని నిలిపివేయాలని వ్యవసాయ సహాయ సంచాలకురాలు కే జాహ్నవి అన్నారు. మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు తో కలిసి మండలంలోని పలు పంచాయతీలలో ఆమె సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పెద బరడ, గొంది పాకల, చౌడుపల్లి పంచాయతీలతోపాటు చిన్నగెడ్డ గ్రామంలో రైతులను కలసి పంట పొలాల పరిస్థితులపై ఆరా తీశారు. తుఫాను ప్రభావం వలన ఎక్కడ, ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. అదే క్రమంలో అల్పపీడన ద్రోణి కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పొలాలలో పనులకు వెళ్ళవద్దని సూచించారు. రాబోవు రెండు మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గిరి రైతులు పాల్గొన్నారు.

తుఫాను కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

జనసేన పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సీతారామ్

లోతుగెడ్డ జంక్షన్ లో ఇళ్లల్లోకి చేరిన వరద నీరు

కూలిన గృహాలు, పరామర్శించిన కూటమి నాయకులు. సీతారాం, సత్యవతి, రమణ

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ప్రభావంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతుగెడ్డ జంక్షన్లో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా పాత మురుగు నీటి కాలువలు ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతుంది. స్థానిక గ్రామస్తులు పిండి రామలక్ష్మి నివాస గృహం వర్షాల కారణంగా కూలిపోయింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ మరికొన్ని నివాస గృహాలు ఇదే పరిస్థితిలో వుండడంతో భయాందోళనలకు గురవుతున్నారని ఎన్డీఏ కూటమి నాయకులు ఉల్లి సీతారాం, నంబారి సత్యవతి, రమణ లతోపాటు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వారు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమస్యలను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, తుపాన్ తగ్గే వరకు సురక్షిత ప్రదేశాలలో ఉండాలని సూచించారు. ఇటువంటి పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఉన్నాయని, ఉన్నతాధికారులు తక్షణమే నివేదికలు సిద్ధం చేసి బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు.

వరి పొలాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలి

జాతీయ రహదారి విస్తరణ పనుల గుత్తేదారులకు, రైతులకు సూచించిన సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : వరి పొలాలు, మెట్ట పంటలు వేసే గరువులలో వర్షపు నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. పంచాయితీ పరిధిలోని చిన్నగెడ్డ గ్రామం సమీపంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నూతనంగా వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి, ఈ క్రమంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన సమీపంలో పెద్ద ఎత్తున మట్టి నిల్వ ఉండిపోవడంతో ప్రస్తుతం అల్ప పీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఎగువన ఉన్న మర్రి రాము అనే రైతుకు సంబంధించిన వరి పొలాలలో నీరు నిలువ ఉండి పంట మొత్తం పాడైపోయే ప్రమాదం ఉన్నందున, సచివాలయం 3 అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్రకళ విషయాన్ని సర్పంచ్ దూరియా పుష్పలత దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆమె వంతెన నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్ళి సంబంధిత గుత్తేదారులతో చరవాణిలో చర్చించి అడ్డుగా ఉన్న మట్టిని తొలగిస్తే వర్షపు నీరు కాలువ ద్వారా దిగువ ప్రాంతానికి వెళ్ళిపోతుందని, తద్వారా ఎగువన ఉన్న పంట పొలాలు ముంపుకు గురికాకుండా ఉంటుందని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాల వద్ద, చెట్ల కింద ఉండరాదని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వర్షాల వలన ప్రభలే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

వర్షాల పట్ల, వర్షాల వలన కలిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కిటుముల సర్పంచ్ రమణమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ద్రోణి ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల, వాటి వలన ప్రభలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కిటుముల సర్పంచ్ గేమ్మెల రమణమ్మ అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో గత కొన్ని రోజులుగా మన్య ప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షాల కారణంగా అనేక రుగ్మతలు కలిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వర్షాల కారణంగా త్రాగునీరు కలుషితమై డయేరియా, దోమలు వ్యాప్తి చెంది మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. వ్యాధి సోకిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్ళి చికిత్స చేయించు కోవాలని సూచించారు. తుఫాను ప్రభావంతో వ్యాధులు ప్రభల నున్నందున ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె కోరారు.

రాయగడ - గుంటూరు రైలును పునఃప్రారంభించాలి

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ అయర్ల జిల్లా కార్యదర్శి సంగం డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : నిలిపివేసిన రాయగడ గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలును తిరిగి కొనసాగించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ లీడింగ్ కమిటీ కన్వీనర్, అయర్ల జిల్లా కార్యదర్శి సంగం డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన సోమవారం పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం పార్వతీపురం రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎంతోమంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న రాయగడ - గుంటూరు ఎక్స్ ప్రెస్ రైలును నిలిపి వేయడంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరల పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖపట్నం - రాయపూర్ పాసింజర్ ట్రైన్ విశాఖలో 3.45 కు బయలుదేరి పార్వతీపురానికి ఉదయం 7.00 గంటల సమయానికి వచ్చేదని, దీనివలన ఉద్యోగస్తులు, చిరు వ్యాపారస్థులు, విద్యార్థులు, ప్రయాణికులకు అనువుగా చాలా సులభతరంగా ఉండేదన్నారు. ఐతే నేడు పాసింజర్ సమయం మార్చడం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున విశాఖపట్నం నుండి వచ్చే ట్రైన్ పాత పద్ధతిలోనే కొనసాగించాలని పాసింజర్ ట్రైన్లను ఎక్స్ ప్రెస్ లుగా మార్చడం వలన చాలామంది పేదవారు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఇప్పుడు వాతావరణ రద్దీ దష్ట్యా ప్రతి ట్రైన్‌కు అదనంగా రెండు భోగీలు కొత్తవి తగిలించాలని దుర్గ నుండి విశాఖపట్నం ట్రైన్ గతంలో పార్వతీపురంకు ఉదయం 8.00 గంటలకు వచ్చేదని ఆ ట్రైన్ ని కూడా పాసింజర్ గానే తిరిగి కొనసాగించాలని సంగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బొత్స కుమార్, బత్తుల కృపారావు, పిట్ట ఆదినారాయణ, సతీష్ , సత్యనారాయణ, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శభరి నది ఒడ్డు కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-చింతూరు... శబరి ఒడ్డున ఉన్న కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సూచించారు. వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ప్రాంతాలలో లాంచీలు, నాటు పడవలు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చింతూరు శబరి నది ఒడ్డున ఉన్న నివాసాలు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారి సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ వరద బాధితులకు బియ్యం, కందిపప్పు, కాయగూరలు, వంటనూనె అందజేయడం జరుగుతుందని తెలిపారు. శబరి గట్టున ఉన్న కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటుచేసి వేరే ఒక చోట ఇండ్లు ఏర్పాటు చేయాలని కొంతమంది మహిళలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే కలెక్టర్ స్పందించి సాధ్యమైనంత త్వరగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి నివేదికల సమర్పించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. శబరి నది ఒడ్డున ఉన్న కుటుంబాలకు గతంలో వాటర్ ట్యాంకు ద్వారా త్రాగునీరు అందించే వారని, ప్రస్తుతము వాటర్ ట్యాంక్ మరమ్మతులు గురైందని కలెక్టర్ దృష్టికి రాగా వాటర్ ట్యాంక్ మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమ్మలగూడెం దగ్గర మధ్యప్రదేశ్ వెళ్లే రహదారిపైకి వరద నీరు రావడం పరిశీలించిన కలెక్టర్, ఆ రహదారిపై రాకపోకలు నిషేధించాలని ఆదేశించారు. అదేవిధంగా చట్టి సమీపంలోని భద్రాచలం వెళ్లే రహదారి రోడ్డుపైకి వరద నీరు ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆ రహదారిపై కూడా వాహనాలు రాకపోకలు బందు చేయాలని, ఆయా రహదారులకు ఇరువైపులా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముందుగా ఏపీఆర్జేసీ కాలేజీలో వరద బాధితులకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంకు చేరుకున్న కలెక్టర్ బాధితులకు అందుతున్న సేవలపై భాదితుల వద్ద ఆరా తీసారు. కూనవరం మండలం చిన్నారుకుర్ బస్టాండ్ దగ్గర వరద బాధితులు తాత్కాలికంగా కట్టుకున్న గూడులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఒకే కుటుంబం నుండి వేరైన పిల్లల కుటుంబాలకు కూడా వరద రేషన్ బియ్యం అందజేయాలని కొంతమంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అర్హులందరికీ బియ్యం అందజేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పునరవాస కేంద్రాలలో అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం ప్రతిరోజు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. దినేష్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కాపూరి చైతన్య, తాసిల్దార్లు నజీముల్లా,చలపతిరావు, రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు జీడిమామిడి మొక్కల పంపిణీ

విశాలాంధ్ర-మారేడుమిల్లి... ప్రభుత్వం అందించే పథకాలను రైతులు సద్విని యోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మారేడుమిల్లి ఎంపీడీవో వీర కిషోర్ అన్నారు. స్థానిక కొత్త కాలనీలోని గిరిజన రైతులకు సోమవారం జీడిమామిడి మొక్కలను, ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పిటిసి సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, సర్పంచ్ కొండ జాకబ్, తో కలిసి ఎంపిడివో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెట్ల కింద నిలబడటం, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడం వంటివి చేయకూడదని సూచించారు. ఈ

అల్పపీడన ద్రోణి పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజలకు పిలుపునిచ్చిన ఎంపీపీ అనూష దేవి

విశాలాంధ్ర-చింతపల్లి : అల్ప పీడన ద్రోణి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావంతో గడచిన కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జలాశయాలు పంట పొలాలు నిండు కుండలను తలపిస్తున్న నేపథ్యంలో సోమవారం ఆమె తాజంగి జలాశయ ముంపు ప్రాంతాలలో పర్యటించారు. ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఆ ప్రాంత పరిస్థితులపై అధ్యయనం చేశారు. ప్రమాద భరితంగా ప్రవహిస్తున్న జలాశయాన్ని, పంట పొలాలలో చేరిన నీటిని కారణంగా దెబ్బతినే పంటలను, తుఫాను కారణంగా కోతకు గురైన రహదారులను ఆమె పరిశీలించారు. తుఫాను కారణంగా జరిగిన నష్ట నివారణపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు ఇంజనీరింగ్ అధికారి యాద కిశోర్, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి : కలెక్టర్

విశాలాంధ్ర-సాలూరు : ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం సాలూరు ఎం.పి.డి.ఒ. కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ సోబిక, ఆర్‌డిఓ కె.హేమలతలతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు పలు సామాజిక, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారం కోరుకుంటూ అర్జీలు అందజేశారు. అర్జీల పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ అదేశాలు, సూచనలు అందజేశారు.

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ అధికారులు ప్రతి మంగళవారం, శుక్రవారం క్షేత్ర స్థాయి సందర్శన చేయాలని తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని అధికారులను అదేశించారు. రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, జలవనరులు, వ్యవసాయ శాఖ అధికారులు వర్షాలు వలన జరిగిన నష్టంపై నివేదిక అందించాలని తెలిపారు. వార్తపత్రిక లలో వచ్చే వ్యతిరేక వార్తలకు అధికప్రాదాన్యత యిచ్చి చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి శాఖ 100 రోజులు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి నెల రెండు బ్లడ్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. సంయుక్త కలెక్టర్ ఎస్ ఎస్ సోబిక మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారు 287 అర్జీలు అందాయని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి అర్జీ పరిష్కారం పై పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సాలూరు మండలం కొత్తవలస గ్రామ పంచాయతీ కేంద్రం గుండా 7 గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా సాలూరు దండిగాం ఆర్%ఉ% బి రోడ్ నుంచి కొత్తవలస పంచాయితీ లో 7 గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా రహదారిని పునర్నిర్మాంచాలని కోరారు.మక్కువ మండలం అంటి వలస గ్రామం నుండి శంబర గ్రామానికి వెళ్లే రోడ్డు సరిగ్గా లేదని, గ్రామం నుంచి స్మశాన వాటికకు రోడ్డు సదుపాయం లేదని, గ్రామం లో రెండు వీధులకు కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, గ్రామానికి సామాజిక భవనం లేదని ఒ. మోహన్ రావు వినతి పత్రం సమర్పించారు.పాచిపెంట మండలం గొట్టూరు పంచాయతీ పరిధిలో గల వేటగానివలస జంక్షన్ వద్ద సబ్ సెంటర్ ను 70% నిర్మించి ఉన్నారని, సబ్ సెంటర్ ఉపయోగం లో లేకపోవడం వలన పంచాయతీలో ప్రజలు సాలూరు ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వెళ్లవలసి వస్తుందని, నిరుపయోగంలో ఉన్న సబ్ సెంటర్‌ను పూర్తిచేసి గ్రామ గిరిజన ప్రజలకు ఆదుకోవాలని ఒ.అప్పలస్వామి, గ్రామస్తులు కోరారు.పాచిపంట మండలం గరిసిగుడ్డి పంచాయతీ పరిధిలోగల తాడివలస, మద్దివలస, సరసపాడు మూడు గ్రామాలకు గాను 27 మంది పిల్లలు ఉన్నారని, రెగ్యులర్ టీచర్ లేక,స్కూల్ భవనం లేక ఇబ్బంది పడుతున్నామని, తాడివలస గ్రామంలో స్కూల్ భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. సాలూరు మండలం చంద్రపువలస గ్రామానికి చెందిన చుక్కవసంత లక్ష్మి కిడ్నీ వ్యాధితో బాధపడు తున్నాని, మెడికల్ పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. వెంగళరాయ సాగర్ నుండి నార్లవలస, అన్నంరాజువలస, పెదపదం, బోరబంద, పురోహితునివలస పంచాయతీల పరిధిలో 2000 ఎకరాలు సాగు చేసేందుకు వీలుగా ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, మత్స శ్యామ్‌లు వినతి అందజేశారు. పురోహితుని వలస గ్రామానికి చెందిన రైతు బంకురు శ్రీనివాసరావు తన పొలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పాడైందని గడిచిన సంవత్సరం నుండి ఇబ్బంది పడుతున్నాని పిర్యాదు చేయగా విద్యుత్ శాఖ అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సిపిఎం పార్టీ నాయకులు ఎన్.వై.నాయుడు, మర్రి శ్రీనులు పలు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు.గిరిజన వసతి గృహాల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కలిగించాలని గిరిజన విద్యార్థి సంఘ నాయకులు సి.హెచ్. సీతారాం, జట్ల బంగార్రాజులు వినతి అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎం ఎన్ రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఎస్.కృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారి జె.శాంతీశ్వర రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ శివ ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్,సాలూరు ఎంపిడిఓ ఫణీంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ... అమ్మ సేవా సమితి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరవధికంగా గత మూడు సంవత్సరాలుగా జిల్లెళ్ళమూడి అమ్మ సేవా సమితి పార్వతీపురం సభ్యులు రోజుకు వంద నుండి నూట యాభై మందికి ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తూ అన్నార్తుల ఆకలి తీర్చడం చూసే వారికి ముచ్చట గొలుపుతుంది. వారి నిస్వార్థ సేవలను చూస్తున్న పట్టణ ప్రజానీకం, రోగులు వారి సహాయకులు, దూరప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు, గర్భిణీ స్త్రీలు వారిని అభినందిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉచిత భోజనం అందించడమే గాక పేదలకు అవసరమైన చెప్పులు, దుప్పట్లు, చీరలు, దుస్తులు, మొదలైన సామగ్రిని కూడా సమకూరుస్తున్నారు. 2021 ఆగస్టు 06వ తేదీన ప్రారంభమైన వారి ఈ ఉచిత భోజన వితరణ తుఫానులే వచ్చినా, కరోనా లాంటి అవరోధాలే ఎదురైనా ఒక్క రోజు కూడా ఆగక పోవడం వారి నిబద్ధతకు, పట్టుదలకు తార్కాణంగా చెప్పుకోవచ్చు. వారి అమ్మ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సోమవారం నాటికి 1082వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారిని కలిసినపుడు జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి, పార్వతీపురం అధ్యక్ష కార్యదర్శులు జి. సోమేశ్వరరావు, చిన్నం నాయుడు ఆసక్తికరమయిన విషయాలు చెప్పారు. మేమంతా జిల్లెళ్ళమూడి అమ్మ స్థాపించిన మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల కళాశాలలో చదువుకున్న విశ్రాంత ఉపాధ్యాయులమని, ప్రేమావతారిణిగా పేరు పొందిన జిల్లెళ్ళమూడి అమ్మ కొన్ని లక్షలాది మందికి అన్నం పెట్టి ప్రపంచంలోని అందరినీ తన పిల్లలుగా ప్రేమించిందని, ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదని నిత్యం తపన పడేదని, అలాగే అమ్మ చెప్పిన "నీకున్నది తృప్తిగా తిని ఇతరులకు ఆదరంగా పెట్టుకో" అన్న మాటను ఆదర్శంగా తీసుకుని పార్వతీపురంలో పేదలకు కొద్దిమందికైనా ఆకలి తీర్చాలనే ఉద్దేశ్యంతో ఈ సేవలు ప్రారంభించామని చెప్పారు. ప్రజా సహకారంతో పాటు జిల్లెళ్ళమూడి అమ్మ ఆశీస్సులు పుష్కలంగా లభిస్తున్నందున ఈ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికి 80 మంది సభ్యులు ఈ సమితిలో చేరారని, మాతో పాటు పార్వతీపురం పట్టణంలోని అనేక మంది విశ్రాంత ఉద్యోగులు, అధికారులు కూడా సభ్యులుగా చేరుతూ సేవలందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా సేవా సమితి కోశాధికారి బడే శ్రీరాములు, సహాయ కార్యదర్శి బల్ల అడివి నాయుడు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ కార్యక్రమం ఆగకుండా నిరంతరం కొనసాగించడానికి ప్రయత్నిస్తామని, ఆగస్టు 11వ తేదీన జరగబోయే అమ్మ నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం తృతీయ వార్షికోత్సవంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆరు పదుల వయసు దాటినా వారంతా ఇంత పట్టుదలగా మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ పేదల సేవకు మమేకం కావడం అభినందనీయం.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం పరిశీలన

విశాలాంధ్ర-మక్కువ:మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో ఏజెన్సీ ప్రాంతంలో జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు సోమవారం మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ నికిలతో మాట్లాడం జరిగింది మక్కువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో మలేరియా, డెంగ్యూ, జ్వరాలకు టెస్టింగ్ పరికరాలు, మందులు అందుబాటులో వున్నాయని ఆమె తెలిపారు. ఇతర పిహెచ్‌సిల పరిధిలో ఉన్న రోగులు కూడా మక్కువ వస్తున్నారని తెలిపారు. కొన్ని మందులు చాలకపోతే పక్క పిహెచ్‌సిల నుండి అప్పుగా తీసుకువస్తున్నామని గంగునాయుడు అన్నారు. దీనితోపాటుఇతరవిషయాలుమేముపరిశీలించగా.వ ఎక్కువ మండల కేంద్రం లో దుగ్గేరు ప్రాంతం నుండి వచ్చిన గిరిజనులు పెద్ద ఎత్తున ఆర్ఎంపి డాక్టర్లను ఆశ్రయిస్తున్నారు అన్నారు, మక్కువ పిహెచ్‌సికి సంబర, మామిడిపల్లి, తోనాం పిహెచ్‌సిల పరిధిలో ఉన్న దుగ్గెరు, సిరివర, కొడమ,జగ్గుదొరవలస ప్రాంతాల గిరిజనులు కు మక్కువకు నేరుగా రవాణా సౌకర్యం అందు బాటులో వుండడంతో ఆ గిరిజనులు అంతా మక్కువ పీహెచ్‌సినీ ఆశ్రహిస్తున్నారని ఇక్కడ రోగులు తాకిడి వలన గిరిజనులు ఎక్కువ మంది మక్కువలో ఉన్న ఆర్ఎంపి డాక్టర్లను ఆశ్రయిస్తున్నారని అన్నారు. కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు ప్రాథమిక వైద్యం అందిస్తున్నప్పటికీ కొంతమంది మాత్రం అవసరానికి మించి వైద్యం చేస్తున్నారని అన్నారు ఇంకొంత మంది ఆర్ ఎం పి లు అయితే పూర్తిగా ఆపరేషన్ లే చేస్తున్నారని అన్నారు, ఇలా ఆర్ ఎం పి లు చేయడం వలన గిరిజన ప్రాంతాల్లో మరణాలు సంభవిస్తున్నాయి అని అన్నారు, ఆర్ ఎం పి లే కాకుండా మక్కువ లో కొన్ని మెడికల్ షాపు ల్లో కూడా ఇన్ పేషెంట్లు గా వైద్యం అందిస్తున్నారు అని ఇది తెలిసినా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు పోతున్నారని అన్నారు మెడికల్ షాపు యజామానులు ఎక్కువ శాతం శాంపిల్ డ్రగ్ వాడుతున్నారని, వీటివలన కొంతమందికి ఆరోగ్యం వికటిస్తుందని అన్నారు, ప్రభుత్వం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోవైద్య సౌకర్యాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు, మక్కువ పీహెచ్‌సిలో కాళిగా ఉన్న సూపర్ వైజర్, ఆయుర్వేద డాక్టర్, అయుర్వేద కాంపౌండర్ పోస్టులు భర్తీ చేయాలని, సంబర పిహెచ్‌సిలో కాళిగా పోస్టులు బర్తీ చేయాలని డిమాండ్ చేశారు, సంబర, మామిడి పల్లి, తొనాం పిహెచ్స్ లకు రోడ్లు లేక వెళ్లలేని దుగ్గేరు, కొదమ, శిరివర, జగ్గుదొర వలస ప్రాంతాల గిరిజనులకు అందుబాటులో ఉన్న దుగ్గేరు లేదా ఎర్ర సామంత వలసలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,అవసరానికి మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపి డాక్టర్లు కు జిల్లా డిఎం అండ్ హెచ్ఓ అవగాహన కల్పించాలని కోరారు, అలాగే మెడికల్ షాపు యజమాను లకు డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపు ల్లో వైద్యం చేయొద్దనిహెచ్చరిక జారీ చేయాలని కోరారు.

కలెక్టర్‌కు చింతూరు వాసుల గోడు

ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ

విశాలాంధ్ర-చింతూరు... ప్రతి ఏడాది వచ్చే వరదలకు తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, సర్వేలు జరిగినా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇవ్వలేదని, పునరావాసం కల్పించలేదని అల్లూరిజిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు తమ సమస్యలను సోమవారం వినిపించారు. శబరి ఒడ్డున ఉన్న వరద ముంపు బాధితులను ఉదయం 11 గంటలకు శభరీ ఒడ్డున ఉన్న ప్రజలను పరామర్శించారు. అక్కడ చింతూరు మాజీ ఉప సర్పంచ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వసుపులేటి సాల్మాన్ రాజు వరద భాదితుల సమస్యలను క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా త్రాగు నీటి సౌకర్య%శీ% కల్పించాలని , విద్యుత్ సౌకర్యం ఎప్పుడూ ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. అంతేకాకుండా ప్రతి ఏటా జూన్ నుండి సెప్టెంబర్ వరకు మాకు వరద ఎప్పుడు వస్తుందో ఏమిటో తెలియని స్థితిలో భయ భ్రాంతులకు గురవ్వుతూ బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నామని తెలిపారు. అందుచేత తమకు ఎక్కడో ఒక చోట ముంపునకు గురి అవ్వని స్థలంలో ఇండ్లు నిర్మించినట్టు అయితే మేము వెళ్ళడానికి సిద్ధపడి ఉన్నామని,గత ప్రభుత్వం కూడా పోలవరం పునరావాసం కల్పించే దిశగా చింతూరు నివాసులను పశ్చిమ గోదావరి జిల్లా తాడవాయి తీసుకోని వెళ్ళి అక్కడ ప్రదేశం మాకు నచ్చి మేము అంగీకరించామని, తరవాత ఏమి జరిగిందో ఏమో గాని ఆ స్థలం మీకు కేటాయించడం కుదరదు కావాలంటే మీకు వేరే స్థలాన్ని చూపిస్తామని చెప్పి ఇప్పటి వరకు చూపెట్టలేదు. కావున మాకు ఆర్ %ఉ%ఆర్ ప్యాకేజి అందించి, ఇండ్ల స్థలాలను చూపించి ఇండ్లు కట్టించి త్వరితగతిన మమ్మల్ని ఈ వరద భాదల నుండి విముక్తి చేయాలనీ కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసికొని వెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతూరు శభరి ఒడ్డు గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
పేజీ : 3
మంగళవారం 23, జూలై 2024

వర్షపు నీటి నిల్వతో ప్రమాదకరంగా బ్రిడ్జి

విశాలాంధ్ర-జీకే వీధి: గూడెం కొత్త వీధి సచివాలయం టు పరిధిలో ఆర్ వి నగర్ బ్రిడ్జిపై వర్షాపు నీరు బయటకి వెళ్లక నిలిచిపోవడంతో ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు, వాహనచోదకులు పేర్కొన్నారు. జియో ఎయిర్టెల్ బిఎస్ఎన్ఎల్ వంటి ఫైబర్ లైన్లో దాని ద్వారా వెళ్లడంతో బ్రిడ్జిపై ఇరువైపులా వర్షపు నీరు బయటకి పోవుటకు రంధ్రాలు లేకుండా సిమెంట్‌తో పూడ్చుబడ్డాయిన్నారు. వర్షాలు కురిసినప్పుడల్లా నీరు నిల్వ తో బ్రిడ్జి కూల్పోయే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి బ్రిడ్జి ఇరువైపులా నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ వి నగర్ గ్రామస్తులు కోరారు.

తుఫాన్‌పై సమీక్ష

విశాలాంధ్ర-జికే వీధి.. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వర ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ లు తో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న ఇల్లులు వరి నారుమడులు పూర్తి ఎస్టిమేషన్తో సెక్రెటరీలు ఇవ్వమని ఈనెల 23 నుండి 28 వరకు ఆధార్ కార్యక్రమం లో ప్రజలు పాల్గొనేలా ప్రజా ప్రతినిధులు చెప్పాలని చెప్పడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధుల సంబంధించి పాగిన్ స్పేస్ ఆయిల్ బాష్ వెయ్యడం డ్రైనేజీలు క్లీన్ చేయమని ఆయన సూచించడం జరిగింది. జనవరి నుండి ఇప్పటివరకు క్లాప్ మిత్రులకు జీతాలు ఇవ్వలేదని 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాగానే క్లాప్ మిత్రులకు జీతాలు ఇస్తామనీ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఈ వార్డ్ పాపారావు పంచాయతీ డి డి ఓ. కే బాలకృష్ణ శ్రీనివాసరావు అరుణ కుమార్ రాజ్యలక్ష్మి వెంకటరావు పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

విలీన మండలాలు సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల తేదేపా నాయకులు మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లిఖార్జునరావు శనివారం ముంపు మండలాల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. విలీన మండలాల్లో అనేక సమస్యలు కోసం తెలియచేశారు. విలీన మండలాల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని పోలవరం ప్రాజెక్ట్ 41వ కాంటూర్‌లో ఉన్న గ్రామాలవారికీ ముంపు భాధలు వరదలు నుండి విముక్తి కలిగించి అన్ని గ్రామాలకు ప్యాకేజీ పునరావాసం ఇవ్వాలని సి ఏం నుకోరారు. అదేవిదంగా వరద ప్రభావిత ప్రజలకు సహాయక చర్యల నిత్యావసరాలు అందించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఆయనకు విన్నవించారు. ముంపు భాదితులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ అధ్వర్యంలో సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం కోసం పాటుపడతామని జంగాల తెలిపారు. మరోసారి సీఎం చంద్రబాబును కలిసి విలీన మండలాల సమస్యలు పరిష్కారం కోసం కోరనున్నట్లు ఆయన తెలిపారు.

28 నుండి మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారాన్ని జయప్రదం చేయండి

మావోయిస్టు పార్టీ ఏవోబి జోనల్ కార్యదర్శి గణేష్

విశాలాంధ్ర-జి. మాడుగుల: భారత విప్లవోద్యమ నాయకులు కామ్రేడ్ చారుమజుందార్ అమరత్వ దినమైన జులై 28న వేలాది మంది అమరులను స్మరించుకుంటామని, ఈ సారి జులై 28 అమరుల సంస్మరణ వారాన్ని ఏఓబి వ్యాప్తంగా విజయవంతం చేయాలని సిపిఐ మావోయిస్టు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా, అత్యంత పాశవికంగా కొనసాగిస్తున్న ప్రజలపై యుద్ధం 'ఆపరేషన్ కగార్' నో వ్యతిరేకించాలన్నారు. అమరుల త్యాగం ఎన్నటికీ వృధా కాదు. ఈ అమరుల త్యాగాలను ఏఓబీ జోన్ వ్యాప్తంగా స్మరించుకోవాల్సిందిగా, జులై 28 నుండి ఆగస్టు 3 వరకు సంస్మరణ వారాన్ని పాటించాల్సిందిగా అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా ఎత్తిపట్టాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరులకు తలవంచి వినమ్రంగా నివాళ్ళు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం తుది శ్వాస వరకు పోరాడుతామని ఏఓబీ ఎస్జెడ్సి శపథం చేస్తున్నదన్నారు. మావోయిస్టు పార్టీనీ, విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత కరమైన, పాశవికమైన దమనకాండను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్లో టీడీపీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి, ఒడిశాలో బీజేపీ అధికారంలోకి వచ్చాయని, ఇవి రెండూ కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వాలే. ఈ ప్రభుత్వాలు ఆంధ్ర-ఒడిశా రాష్ట్రాలలో 'వికసిత్ భారత్' పేరుతో కార్పొరేట్ హిందుత్వ విధానాలను దూకుడుగా అమలు చేయక మానవు. దానికి ఆటంకంగా ఉండే మన పార్టీ, విప్లవోద్యమాన్ని, పీడిత వర్గాలనూ, సామాజిక సెక్షన్లనూ, ప్రజాస్వామిక, లౌకికవాద, ప్రగతిశీల శక్తులనూ, ఉద్యమాలను అత్యంత కరంగా అణచివేయడానికి ప్రయత్నిస్తారని, దీన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఎస్పీను కలిసిన రాజకీయ విశ్లేషకులు రవికుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రముఖ రాజకీయ విశ్లేషకులు & పబ్లిక్ పాలసీ నిపుణులు కోడిగుడ్ల రవికుమార్ పార్వతీపురం మన్యంజిల్లా నూతన ఎస్పీగా ఇటీవల జాయిన్ అయిన ఎన్ వి మాధవ్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈసందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధిలో పోలీస్ పరంగా సహకారం అందించాలని, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రజలకి మంచి పరిపాలన అందించాలని కోరినట్లు రవికుమార్ చెప్పారు. వెనుకబడిన పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానని ఎస్పీ తెలిపారన్నారు.

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి: ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)లో వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారిగా సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినారు. జిల్లాలోని పలుప్రాంతాలనుండి పదిమంది పిర్యాదు దారులు పోలీస్ కార్యాలయానికి వచ్చి అందజేసిన ఫిర్యాదులను స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులుకు తెలియపరిచి చట్టప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అధికారులను అదేశించారు. ప్రతీ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజలు వారిసమస్యలను స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలోఎస్పీతో పాటు ఎస్బీ సిఐ సిఎచ్.లక్ష్మణ రావు, డిసి ఆర్బి సిఐ ప్రసాదరావు, ఎస్ఐ గోవిందరావు సిబ్బంది పాల్గొన్నారు.

పిహెచ్‌సి వైద్యాధికారిపై ఆర్డీఓ దర్యాప్తు

సర్పంచ్ సంతకం ఫోర్జరీ పై కూడా దర్యాప్తు



విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి గంట వెంకటరమణ పై సోమవారం పార్వతిపురం మన్యం జిల్లా ఆర్డీవో కే హేమలత దర్యాప్తు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆశ వర్కర్లు, సిహెచ్ డబ్ల్యు వర్కర్లను నియమకం చేపట్టినందుకు దర్యాప్తు నిర్వహించారు. పాచిపెంట పంచాయతీ సర్పంచ్ పాచిపెంట సంతోషి వైద్యాధికారి జి వెంకటరమణ పై పలు ఆరోపణలు చేస్తూ గత రెండు వారాల క్రితం పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అలాగే ఈ నెల 19వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఇదే అంశంపై లేవదీస్తూ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి తెలియజేయడం జరిగింది. గుమ్మడి సంధ్యారాణి ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ విచారణకు ఆదేశించడం జరిగింది. ఈ మేరకు ఆర్డిఓ కే హేమలత స్థానిక మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద వైద్యాధికారిని మరియు కొంతమంది ఆశ వర్కర్లు, సిహెచ్డబ్ల్యులను విచారించడం జరిగింది. విచారణకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామని ఆర్డిఓ కే హేమలత విలేకరులకు తెలియజేశారు.

వరద బాధితులకు అధికారులు అండగా నిలవండి : కలెక్టర్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : వరదలతో బాధపడుతున్న ప్రజలకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా అధికారులతో వరద సహాయక చర్యలపై సోమవారం టెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ముంపుకు గురవతున్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా తగిన ముందస్తు వర్యలు చేపట్టాలని అన్నారు. కంట్రోల్ కమాండింగ్ రూపకి అన్ని రకాల సమాచారం అందించాలని చెప్పారు. కంట్రోల్ కమాండ్ రూం ఫోన్ సంబర్లును మీడియాకు అందించాలని సూచించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలకు కంట్రోల్ రూం నెంబర్లకు వేరేవిధంగా ఉండాలన్నారు. అధికారులకు అన్ని విధాలా సహకారం అందిస్తామన్నాడు. నిధుల కొరత లేదని అన్ని ఏర్పాట్లు వేయాలని చెప్పారు. 13 వేల టార్పాలిన్లు పంపిణీ వేస్తున్నామని వరద సమస్య తీరాక టార్పాలిన్లు తిరిగి తీసుకోవాలని పేర్కొన్నారు. 10 బోర్ వెల్స్ మంజూరు చేయగా నాలుగు బోరువెల్స్ పేసారని మిగిలినవి వేగంగా నిర్మించాలని తెలియ జేసారు. పప్పులు, బియ్యం పంపిణీ చేయాలని చెప్పారు. రేపు సామాయిల్ వస్తోందని ప్రణాళికా బద్ధంగా పంపిణీ చేయాలని అన్నారు. 45 బోట్లు సేకరిస్తున్నామని, అవసరమైన చోటుకు వెంటనే పంపించాలని చెప్పారు. బోట్లు తరలింపులో ఎక్కడా జాప్యం వేయకూడదని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధివకారులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పాడు. అన్ని మండలాల్లో సంపూర్ణంగా డీజిల్ ఉందని ఎక్కడా దుర్వినియోగం జరగకూడదన్నారు. అవసరమైనప్పుడు పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా వరద సమాచారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. పునరావాస కేంద్రాలకు వచ్చేవారు వంట పాత్రలు తెచ్చుకోక పోతే సరఫరా చేయాలని అన్నారు. పురుషులు, మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఎంతమంది వచ్చారో పరిశీలించి పాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుండి పాలు, బాలామృతం పిల్లలకు సరఫరా చేయాలని అన్నారు. పునరావాస కేంద్రాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. మందులను అందుబాటులో ఉండాలన్నారు. విద్యుత్తు సరఫరా పై ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. ట్రాన్స్కో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలా స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు వేగంగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు సరఫరా పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రమాదాలు జరగకూడదన్నారు. సబ్ స్టేషన్లో కూర్చుంటే కుదరదని అన్నారు. కూనవరం నోడల్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ మండలంలో ఐదు జనరేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. ఆరు రోడ్లు తెగిపోయాయని చెప్పారు. 10 వేల వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేసారు. వాటర్ ట్యాంకులను సమకూర్చా మని తాగునీటి సమస్య లేదన్నారు. అధికారులందరూ పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో ఉన్నారని అడిగి తెలుసు కున్నారు. పోలీసు అధికారిని కమండ్ కంట్రోల్ రూంలో ఉంచాలని కలెక్టర్ సూచించారు. వి.ఆర్.పురం నోడల్ అధికారి ప్రశాంత్ మాట్లాడుతూ కంట్రోల్ రూంలకు ఇన్చార్జి అధికారులను నియమించామని చెప్పారు. పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. తాగునీటికి ట్యాంకర్లను సమకూర్చామన్నారు. విద్యుత్తులైన్ల వివరాలు సేకరిస్తున్నామన్నారు. భద్రాచలం నీటి స్థాయిలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేసారు. కమ్యూనికేషన్ వ్యవస్థపై తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.

చింతూరు తహశీల్దార్ మాట్లాడుతూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని, రెండు విడతలలో విధులు నిర్వహించడానికి సిబ్బంది. నియమించామన్నారు. 1330 టార్పాలిన్లు పంపిణీ చేసామన్నారు. ఎటపాక తాహశీల్దార్ మాట్లాడుతూ వరద ప్రభావరం సాదారణంగా ఉందన్నారు. జనరేటర్ ఏర్పాటు చేసామని చెప్పారు. 53 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నదుల సమీపంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొమరాడ : గత నాలుగు రోజుల నుండి ఎడతెడిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి కాబట్టి సోమవారం కొమరాడ గ్రామం సమీపంలో గల నాగవల్లి నదిని తాసిల్దార్ ఆర్ రమేష్ పరిసరించారు ఈ సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల ప్రకారం నదీ పరివాహక ప్రాంతాల్లో పరిశీలించారని అలాగే కొమరాడ నాగావళి నది నుండి నాగవల్లి ఆవల ఉన్న గ్రామాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే నాగవల్లి ఆవాల నుండి ప్రజలు జాగ్రత్తగా రాకపోకలు సాగించాలన్నారు ఒరిస్సా భారీగా వర్షాలు పడుతున్నాయి కాబట్టి నాగావళి నది ఒకసారి పెరిగే అవకాశం ఉంది కాబట్టి చుట్టుపక్క ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు వీఆర్వో ఏ.శీను పాల్గొన్నారు.

వరద బాధితులను కలసి పరామర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర. వి. ఆర్. పురం : మండల కేంద్రం రేకపల్లి గ్రామంలో పునరావాస కేంద్రంలో గుడారాలను వేసుకొని ఉంటున్న వరద బాధితులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వరద బాధితులను పరామర్శించారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ రేకపల్లిలోని అన్ని పునరావాస కేంద్రాలను సందర్శించారు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీటి వసతి కూడా కల్పించాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయించాలని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధితుల సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయంవద్ద అధికారులతో వరదలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసిత ప్రజలకు పరదాలు కందిపప్పు వచ్చాయని వాటిని వరద బాధితులకు పంపిణీ చేయాలని వరద బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు మీరు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉండాలని వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే, ఆర్డీవో ప్రవీణ్ కుమార్ ఐఏఎస్, చింతూరు ఐటీడీఏ పిఓ కావూరి చైతన్య, తాసిల్దార్ ఎస్డి మౌలానా ఫాజిల్ ఎస్సై నాగరాజు, డిటి సుబ్బారావు, ఆర్ఐ రామకృష్ణ జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ శిబిరాలు



విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలో ఆధార్ శిబిరాలను ఈనెల 23 మంగళవారం నుంచి ఏర్పాటు చేయనున్నామని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జయ ఉమ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ కార్డులో చిన్నారుల చిరునామాతోపాటు సమగ్ర వివరాల నమోదుకు క్షేత్రస్థాయిలో సచివాలయ సిబ్బందితో సర్వేను చేపట్టడం జరిగిందని చెప్పారు. పదేళ్లలోపు చిన్నారులతోపాటు ఆపై ఆధార్ సమగ్రంగా ఆన్లైన్ చేసుకోవడానికి వీలు కల్పించామన్నారు. ఇందులో భాగంగానే అరమ, గేదల బంధ, అరుకు, గుంట గన్నెలలో ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు. ఆయా కేంద్రాలలో ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు చేయించుకోగలరని ఆమె సూచించారు.

ముంపు మండలాలకు ఐఏఎస్ అధికారులు, ఉప కలెక్టర్లకు ప్రత్యేక విధులు : కలెక్టర్

విశాలాంధ్ర-కూనవరం : చింతూరు డివిజన్లోని వరద సహాయ సహకారాలు సకాలంలో అందించే విధంగా నాలుగు మండలాలకు జేసి, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్ మొదలగు నలుగురు ఐఏఎస్ అధికారులను, నలుగురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కూనవరం మండలం తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వరద సహాయక చర్యలపై, కంట్రోల్ రూమ్ విధుల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలలో ఎప్పటికప్పుడు వరద సహాయక చర్యలు చేపట్టే విధంగా లాంచీలు, నాటు పడవలు, కూరగాయలు, బియ్యం, కందిపప్పు, టార్పాలిన్లు, డీజిల్, పెట్రోల్ పోలీస్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ టీములు, రెవెన్యూ శాఖ సిబ్బంది అధికారులు అందరూ కలిసి వరద బాధితులకు సహాయపడే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కూనవరం మండలంలోని కంట్రోల్ రూమ్ లో 24/7 విధులు నిర్వహించే విధంగా సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. సెల్ టవర్లు నిరంతరము పని చేసే విధంగా చూడాలని, విద్యుత్ సౌకర్యం లేకపోతె వాటికి అవసరమైన జనరేటర్లు, ఆయిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వరద బాధితులకు సహాయం చేసే ప్రతి వాటిని రశీదు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో ఏర్పాటు చేసిన జనరేటర్లు, విద్యుత్ ఫీడర్లు గూర్చి ఆరా తీశారు. విద్యుత్ ఇస్తున్న, తొలగిస్తున్న సమయాలను ముందుగానే ఆయా గ్రామ ప్రజలకు తెలియపరచాలని ఆదేశించారు. వరదల్లో చిక్కుకున్న బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చే విధంగా ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందిని అవసరమైన ప్రాంతాలలో సిద్ధం చేయడం జరిగిందన్నారు. బియ్యం, కూరగాయలు, కందిపప్పు, వంటనూనె ప్రతి వరద బాధితులకు నిష్పక్షపాతంగా, వివాదాలకు తావు లేకుండా అందించే బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేసారు. కంట్రోల్ రూమ్‌లో వరద సహాయక చర్యలకు సంబంధించిన వివరాలని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కూనవరం, వి.ఆర్.పురం, మండలాలలో వరద ప్రాంతాలను జిల్లా కలెక్టర్ తోపాటు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరు చైతన్య ట్రాక్టర్ పై వెళ్లి వరద బాధితులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భనలో రంపచోడవరం ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ టిఎస్ఎన్ మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి యూసఫ్, తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో ఎ. లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద గోదారి ఉరకలు

- భద్రాచలం వద్ద 48 అడుగులు నీటి మట్టం
- రెండో ప్రమాద హెచ్చరికలు జారీ
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

విశాలాంధ్ర-ఎటపాక : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరద ఉధృతి పెరుగుతున్నది. ఆదివారం సాయంత్రం నీటిమట్టం 43 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గంట గంటకు వరద ఉధృతి పెరుగుతున్నది. సోమవారం ఉదయం 6 గంటలు 46 అడుగులకు చేరుకోగా అది సాయంత్రం నికి 49.1 అడుగులకు చేరుకోగా అదికారులు రెండోవ ప్రమాద హెచ్చరికలు జారీచేశారు. అర్ధరాత్రి 51 అడుగులకు చేరుకుంటుందని, మంగళవారము ఉదయానికి 53 అడుగులు వస్తుందనీ అదికారులు అంచనా వేస్తున్నారు. ఈక్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మండలంలోని రాయనపేట, మురుమూరు, నెల్లిపాక, పోలిపాక ప్రధాన రహదారి పై గోదావరి వరద చేరడంతో రహదారులు దిగ్బంధం అయ్యాయి. దీంతో భద్రాచలం నుండి కూనవరం వెళ్ళే వాహనాలు నిలిచి పోయాయి. రవాణ వ్యవస్థ స్తంభించింది. టిపి వీడు పంచాయతీలోని సీతాపురం నుండి గొల్లంగూడెం, వెళ్ళే రహదారిపై వరద రావడంతో గొల్లగూడెం మత్స్య కారులను టీడీపి సీనియర్ నాయకులు బచినేని మల్లయ్య అధ్వర్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గౌరీదేవి పేట మెయిన్ రోడ్డు నుంచి గన్నేరుకొయ్య పాడు మధ్యలో రోడ్డుపై నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల చుట్టూ వరద నీరు చుట్టూ ముట్టడంతో ముంపు వాసులకు రెండు నెలకు సరిపడా బియ్యం పంపిణీ చేశారు. లోతట్టుప్రాంతాలన్నీ సురక్షిత ప్రాంతాలకు, పునరావాసానికి తరలిస్తున్నారు.

జలదిగ్బంధంలోనే చింతూరు

విస్తృతంగా పర్యటిస్తున్న కలెక్టర్... ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర-చింతూరు : గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. చింతూరు నుండి చత్తీస్గడ్, భద్రాచలం, ఒడిశా రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయి మూడో రోజుకు చేరుకున్నది. అలాగే మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో ప్రయాణాలు నిలిపివేశారు. ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. చింతూరులో శబరి నది నీటిమట్టం సోమవారం సాయంత్రానికి 39 అడుగులకు చేరింది. చింతూరులో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మకాం వుండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. బాలింతలకు సుఖ ప్రసవాలకు గాను చింతూరు ఆస్పత్రులలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరదల్లో డ్యూటీ వేసిన అధికారులు ఎప్పటికప్పుడు ఉన్నదాది అధికారులకు సమాచారం అందజేస్తున్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు ఆజ్ఞలు జారీ చేశారు.

వరద సహాయక చర్యలు చేపట్టాలి



విశాలాంధ్ర-ఎటపాక : వరదల సహాయక చర్యల్లో భాగంగా ఎటపాక మండలంలో మురుమూరు, నందిగామ, కృష్ణవరం, నెల్లిపాక, తోటపల్లి, చోడవరం, రాయానిపేట, గుండాల, పురుషోత్తపట్నం, ఎటపాక, చెన్నంపేట, కన్నాయ్ గూడెం, గ్రామాలలో పడవలు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ అధికారులను కోరారు. ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలకు ముందస్తు చర్యలుగా వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి నిత్యవసర వస్తువులతోపాటు వారికి అవసరమయ్యే క్యాండిల్స్ దుప్పట్లు దోమల కోసం జట్కాయిల్స్ సమకూర్చేల చర్యలు తీసుకోవాలని వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం యంత్రాంగం పై ఉంది కనుక సరైన సమయంలో వారికి అవసరమయ్యేవన్ని సమకూర్చి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు.

23 గ్రామ పంచాయతీలో డిడివోలు నియమించాలి : సర్పంచ్‌ల ఫోరం డిమాండ్

విశాలాంధ్ర-పెదబయలు : 23 గ్రామపంచాయతీలో డిడిఓలను నియమించాలని మండలంలో గల సర్పంచులు డిమాండ్ చేశారు సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో గల 23 పంచాయతీలుగాను డిడివోలు ఐదుగురు మాత్రమే ఉన్నారని ఒక్కొక్క డిడిఓలకు నాలుగు లేదా ఐదు పంచాయతీలు బాధ్యతలు అప్పగించి ఉన్నారని అందుకుగాను ఏ ఏ పంచాయతీల్లో కూడా పూర్తిస్థాయి విధులు నిర్వహించలేకపోతున్నారని పంచాయతీ ప్రజలు జనన మరణ ఇతర పత్రాలు ఏవి పొందాలన్న మండల కేంద్రానికి వెళ్ళవలసి వస్తున్నాయని సర్పంచుల అన్నారు ప్రస్తుతం ఉన్న డి డి వో లు పంచాయితీలో ప్రజలకు సర్పంచులకు గాని అందుబాటులో ఉండటం లేదని, ప్రతి పంచాయతీలో కు ఒక డిడిఓ నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపిటిసిలు సర్పంచ్లు డిడిఓ లను వెతుక్కోవాల్సి వస్తుందని, ఏ పనులు సమకూర్చడం లేదని, స్థానిక చిన్న చిన్న సమస్యలపై సర్టిఫికెట్లు విషయం కొరకు, చాలా ఇబ్బందికరంగా ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు, ప్రస్తుతం ఉన్న సచివాలయంలో గ్రేడ్ 5 కార్యదర్శులను డి డి ఓ అధికారం కల్పించాలని ప్రభుత్వానికి కోరుచున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే డిడిఓ లను నియమించి పంచాయతీ పనులను సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని 23 గ్రామపంచాయతీలు సర్పంచులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో,సర్పంచ్ల లు అశోక్ కుమార్ లోహిదాస్ మత్స్యరాజు రవిశంకర్ తదితర గ్రామపంచాయతీలు సర్పంచులు పాల్గొన్నారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ



విశాలాంధ్ర - గంగవరం : మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి ఒక ప్రకటన లో కోరారు. ఈ వర్షాల వల్ల ప్రబలే డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని, ఇళ్ల చుట్టూ, వీధులలోనూ నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని అలాగే ఎవరికైనా అనారోగ్యం సమస్యలు వస్తే వెంటనే దగ్గరిలోని వైద్యులను సంప్రదించాలని కోరారు. కొండవాగులు దాటే సమయం లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు తరలింపు

విశాలాంధ్ర-ఎటపాక : మండలంలోని గన్నవరంలోని లోతట్టు ప్రాంతాల వారని పంచాయితీ అదికారులు, టీడీపి సీనియర్ నాయకులు బొళ్ల పుల్లయ్య ఆధ్వర్యంలో పంచాయితీ పరిధిలోని కాపు గొంపల్లిలోనీ పాఠశాలలో పునరావాసానికి తరలించారు. పునరావాస కేంద్రాలలో బ్లీచింగ్ చెల్లించి, పారిశుధ్య పనులు చేపట్టారు. పునరావాసం లో ఉన్నవారికి బియ్యం పంపిణీ చేశారు. ఎవ్వరూ భయబ్రాంతులకు గురికవ్వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ స్వాతి దేవి, వీ ఆర్వో వీరమ్మ, మహిళా పోలీసు కృష్ణవేణి పాల్గొన్నారు.